www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు





# దేవుడెవరో.. దయ్యాలు ఎవరో.. తేల్చండి

- రేవంత్ అంటేనే కల్వకుంట్ల కుటుంబానికి నిద్ర పట్టడం లేదు
- కవిత లేఖపై కేటీఆర్ స్పందించాలి
- ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 24:

కల్వకుంట్ల కుటుంబంలో దేవుడెవరో.. దెయ్యమెవరో బిఆర్ఎస్ నాయకులు తేల్చాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. "కెసిఆర్ దేవుడు.. కానీ ఆయన చుట్టూ కొన్ని దయ్యాలు ఉన్నాయి. వాళ్ల వల్ల చాలా నష్టం జరుగుతోంది" అని కెసిఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత శుక్రవారం వ్యాఖ్యానించారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు తన అన్న కేటీఆర్ సమాధానం చెప్పాలని శనివారం గాంధీభవన్‌లో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డిలు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని నియంతృత్వ అహంకారంతో పరిపాలన జరిపిన కేసీఆర్ చివరికి తన కూతురు కవితకు కూడా అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం చూస్తుంటే ఆయన అహంకారానికి, నియంతృత్వానికి నిదర్శనమని

మిగతా 2లో..






# ఆపరేషన్ సిందూర్ చారిత్రాత్మకం

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి /ఓరుగంటి సైదులు)-మే 24:

దాయాది దేశంపై ఆపరేషన్ సిందూర్ విజయం చారిత్రాత్మకమని మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు అన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతాన్ని హర్షిస్తూ శనివారం డివిజన్ కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో తిరంగ ర్యార్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ పెహల్గాం వద్ద హిందువులపై ఉగ్రవాదుల దాడుల తర్వాత ప్రధాని భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చి ఒకే ఒక్క రాత్రిలో పాకిస్థాన్‌లో ఉన్న 9 ఉగ్ర స్థావరాలను పూర్తి స్థాయిలో ధ్వంసం చేయడం హర్షనీయమని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌ను అష్ట దిగ్బంధం చేసి భారత్ ముందు మోకరిల్లేలా చేసాడన్నారు. భారత సైన్యానికి సంఘీభావంగా ప్రతీ భారతీయుడు విధిగా ఈ తిరంగా ర్యాలీలో పాల్గొనడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సౌద రమేష్, లేగా రాంమోహన్ రెడ్డి, పూసాల శ్రీమాన్, గాదె రాంబాబు, కర్ర శ్రీనివాస్ రెడ్డి, కొలుపుల శంకర్, పల్లె కుమార్, పైండ్ల రాజేష్, గట్టు రాంబాబు, సాయిని ఝాన్సీ, అలిసేరి రవిబాబు,

మిగతా 2లో..



# భ్రూణ హత్యలు నివారించాలి

- జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి రాథోడ్

మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే24:

జిల్లాలో ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉందని, అబార్షన్స్ రేట్ ఎక్కువగా ఉందని, భ్రూణ హత్యలు నివారించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి రాథోడ్ పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్‌లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్, మెడికల్ టర్మినేషన్ ప్రెగ్నెన్సీ, పిసిపిఎన్‌డిటి ఆక్ట్‌లపై సమావేశం నిర్వహించారు.



# దేవుడేవరో.. దయ్యాలెవరో తేల్చండి

(మొదటిపేజీ తరువాయి..)

అన్నారు. కల్వకుంట్ల ఫ్యామిలీలో జరుగుతున్న అంతర్గత కలహాలను డైవర్ట్ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేటీఆర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అవాకులు చవాకులు పేలుతున్నారని విమర్శించారు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడ్డ వాళ్లను బయటకు పంపిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబాన్నిదని గుర్తు చేశారు. మూడు నెలల్లో గవర్నమెంట్ పడిపోతుందన్న కేసీఆర్ కుటుంబమే పడిపోతుందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ను తామంతా కవచంలా కాపాడుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తమకు ప్రజలు అండగా ఉండాలని కోరారు. కవిత లేఖ నుంచి ప్రజల దృష్టి మరలచేందుకు నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరు ఈడి నమోదు చేసిందంటూ కేటీఆర్ వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు లేరన్నారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఎనిమిదిన్నర లక్షల పైచిలుకు అప్పులు చేసి పోవడం వల్ల తాము 6,500 కోట్లు వడ్డీలు చెల్లిస్తున్నామని చెప్పారు. రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని కేటీఆర్ కోరుకోవడంలో వాస్తవం లేదని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు, 500 కే సిలిండర్ ఇచ్చినందుకా, రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం ఇచ్చినందుకా, రైతులకు రుణమాఫీ చేసినందుకా, యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా ఉపాధి కల్పించబోతున్నందుకా రాజీనామా చేయాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు వింటేనే కల్వకుంట్ల కుటుంబానికి నిద్ర పట్టడం లేదని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన రోజున ఆలే నరేందర్, విజయశాంతి, రవీంద్ర నాయక్, విజయ రామారావు, ఈటల రాజేందర్, రాజయ్యను బయటకు పంపింది నిజం కాదా అంటూ ప్రశ్నించారు.

# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-మే 24:




ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని సిపిఐ ఎమ్మెల్యే డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు అన్నారు. సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ నంబల కేశవరావుతో సహా 27 మందిని బూటకపు ఎన్ కౌంటర్ పేరుతో కాల్చి చంపడాన్ని ఖండిస్తూ డివిజన్ కేంద్రంలో న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పార్టీ నాయకులు జాటోతు బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు మాట్లాడుతూ.. గత సంవత్సర కాలంగా మధ్య భారత అడవుల్లో భారత ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరుతో హత్యాకాండలను కొనసాగిస్తుందన్నారు. శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని పదే పదే కోరిందని , ఆపరేషన్ ఆపివేయాలని మేధావులు, ప్రజాస్వామికవాదులు మావోలతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదా. ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపించాలని, బూటకప్ ఎన్కౌంటర్లో మరణించిన నంబాల కేశవరావు, మిగతా మావోయిస్టు పార్టీ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ నరమేధాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యాకూబ్, లింగాల లింగాచారి, వల్లపు సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## జనభేరి బహిరంగ సభకు మహిళలు

# అధిక సంఖ్యలో తరలిరావాలి

- జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 24:

వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం.. హక్కుల సాధనకై బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించతలపెట్టిన "జనభేరి" బహిరంగ సభకు మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలని బీసీ పొలిటికల్ జెఏసి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జెఏసి ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, జిల్లాలోని అన్ని సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాచాల యుగంధర్ గౌడ్ అని,జనభేరి సభలో మహిళల సమస్యలపై కూడా ప్రధానంగా ప్రస్తావిస్తామన్నారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి మహిళలు తరలివచ్చి రాచాల యుగంధర్ అన్నకు మద్దతు పలకాలని కోరారు. జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి, జానులిరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహీందర్ నాయుడు, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, దుప్పల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు రాజాధికారమే లక్ష్యం

- మాజీ ఎమ్మెల్యే జయరాములు వర్ధంతి వేడుకల్లో సతీష్ యాదవ్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 24:

బీసీలకు రాజ్యాధికారమే తమ అంతిమ లక్ష్యమని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ అన్నారు. శనివారం దివంగత మాజీ ఎమ్మెల్యే జయరాములు వర్ధంతి వేడుకలను వనపర్తిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రికుంట సమీపంలో ఉన్న జయరాములు సమాధి దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకలకు జయరాములు కుటుంబ సభ్యులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కవులు, కళాకారులు హాజరై ఆయన కు నివాళులర్పించారు. అనంతరం సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గానికి ఓ బీసీ నేత ప్రాతినిధ్యం వహించి వయోభారంతో మరణిస్తే ఆయన సేవలను గుర్తుచేసుకొనే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఐదేళ్లుగా అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆయన జయంతులు, వర్ధంతి వేడుకలు జరపడం ప్రారంభించామని చెప్పారు. కార్యక్రమంలో కళాకారుడు రాజారాం ప్రకాష్ బృందం, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, టీజీఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్ బాషా, నాయకులు గౌనికాడి యాదయ్య, కొత్తగొల్ల శంకర్, బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, కృష్ణయ్య, శ్రీనివాసులు, సురేష్, రాముడు, నాగరాజు, రామస్వామి, శ్రీను, విజేత రాములు, నక్క కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, మేకల అశోక్, రామస్వామి, కురుమూర్తి, సాయి యాదవ్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# భ్రూణ హత్యలు నివారించాలి

- ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్

మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే24:

శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్, మెడికల్ టర్మినేషన్ ప్రెగ్నెన్సీ, పిసిపిఎన్‌డిటి ఆక్ట్‌లపై జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి రాథోడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉందని, అబార్షన్స్ రేట్ ఎక్కువగా ఉందని, ఎక్కడైతే ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలలో ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, ఆరోగ్య సిబ్బంది ఎక్కడైనా ఏ హాస్పిటల్లో నైనా అబార్షన్స్ జరిగితే చెప్పాలని,ఎంటిపి ఆక్ట్ ప్రకారం వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు డాక్టర్ జగదీశ్వర్ పీడియాట్రిషన్, నగేష్, గవర్నమెంట్ ప్లీడర్, డాక్టర్.మీనాక్షి గైనకాలజిస్ట్, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ డాక్టర్ నాగవని, ఐసిడిఎస్ సూపర్వైజర్ వాహిని, కౌన్సిలర్ రమేష్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ వెంకటేష్, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, హెచ్ ఈ ఓ లోక్య, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, అరుణ్, మనోహర్ ఎల్.డికంప్యూటర్స్, సిసి అనిల్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# వనపర్తిలో తిరంగా ర్యాలీకి ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి రాక

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 24:



పెహల్గాంలో పాకిస్తాన్ టెర్రరిస్టులు జరిపిన మారణకాండకు ప్రతీకారంగా భారత రక్షణ దళాలు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంపై దేశ సైనికులకు మద్దతుగా బిజెపి ఆధ్వర్యంలో నేడు వనపర్తిలో చేపట్టే తిరంగా ర్యాలీకి ఆర్మూర్ బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి రానున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమయ్యే తిరంగా ర్యాలీకి దేశభక్తులు, వర్తక వాణిజ్య కుల సంఘాల ప్రతినిధులు, యువజన విద్యార్థి సంఘాలు ర్యాలీలో పాల్గొని సైనికులకు మద్దతుగా నిలబడి దేశ ఐక్యతను చాటాలని కోరారు.



# ఆపరేషన్ సిందూర్ చారిత్రాత్మకం

(మొదటిపేజీ తరువాయి..)

భాస్కర్ నాయక్, యాకాంబ్రం, జంజిరాల నాగరాజు, దొంగరి మహేందర్, సంతోష్, నవీన్, శివ, యాకయ్య, గంధం రాజు , భరత్, రవి, విష్ణు, శేఖర్ సురేష్, విజయ్ కుమార్, విజయ, మహేష్, వినయ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.